RNI NO.TELTEL/2022/83842

PRABHAT A GAMANAM
# ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక

జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?

విలువలతో కూడిన జర్నలిస్టుగా... ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి.

ఫోన్ : 7780470374

వరంగల్ | సంచిక 228 | సంపుటి 4 | గురువారం | 07-05-2026 | పేజీలు 4 | వెల 3/-

# రేవంత్ 'రెన్యువల్' సీఎం!




## ఆయన ఢిల్లీ దయాదాక్షిణ్యాలపై బతుకుతున్న సీఎం

- కాంగ్రెస్ ది రైతు మేళా కాదు.. అది 'దగా మేళా'
- "రుణమాఫీ చేశామని నిరూపిస్తే ఇప్పుడే రాజీనామా చేస్తా..
- రైతుబంధు ఆపేసి.. రాహుల్ బంధు పేరుతో ఢిల్లీకి మూటలు!
- పోలీసు స్టేషన్లలో విత్తనాల పంపిణీ.. ఇదేనా మీరు తెచ్చిన మార్పు?
- రెండున్నరేళ్లలోనే రూ.3.50 లక్షల కోట్ల అప్పు..
- చెడ్డీ గ్యాంగ్ కంటే కాంగ్రెస్ ముఠా డేంజర్.. వీరికి పిండం పెట్టాల్సిందే!"
- కాళేశ్వరంపై అధికార పార్టీ అబద్ధాలు తేలిపోయాయి..
- కేసీఆర్ పథకాలను కేంద్రం కాపీ కొడితే.. రేవంత్ తుంగలో తొక్కారు
- వరంగల్ రైతు సంగ్రామ సభలో కేటీఆర్ నిప్పులు

4

"రాష్ట్రంలో అన్నదాతల ఆశలపై కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు చల్లిందని, రైతుల నడ్డి విరుస్తూ అధికారంలో కొనసాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక పూర్తిస్థాయి ముఖ్యమంత్రి కాదని, ఆయన కేవలం ఢిల్లీ అధిష్టానం దయాదాక్షిణ్యాలతో నెట్టుకొస్తున్న 'రెన్యువల్ సీఎం' మాత్రమేనని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) నిప్పులు చెరిగారు. బుధవారం వరంగల్ లో అశేష జనవాహిని మధ్య జరిగిన 'రైతు సంగ్రామ సభ'లో ఆయన ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ పాలనపై యుద్ధం ప్రకటించారు. రైతు డిక్లరేషన్ పేరుతో నమ్మించి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నేతలు, గద్దెనెక్కిన రెండున్నరేళ్లలోనే రైతులను అగాధంలోకి నెట్టేశారని, రుణమాఫీ పేరుతో చేసిన వాగ్దానాలన్నీ గాలికి వదిలేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే తాను తక్షణమే రాజకీయ సన్యాసం తీసుకుంటానంటూ రేవంత్ సర్కార్ కు బహిరంగ సవాల్ విసిరిన కేటీఆర్, తెలంగాణ సంపదను రాహుల్ గాంధీకి కప్పం కట్టడానికే ఇక్కడ రైతుబంధు నిధులను నిలిపివేశారని ధ్వజమెత్తారు."

— వరంగల్, ప్రభాత గమనం



04

## ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు అథారిటీ ఏర్పాటు చేయాలి

- టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత
- కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్
- ఫీజుల నియంత్రణ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన కవిత

## వరంగల్ నర్సింగ్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

- బస్సు డీజిల్ ఖర్చుల విషయంలో సీనియర్లు, జూనియర్ల మధ్య రచ్చ
- జూనియర్ విద్యార్థిని ఫోన్ లాక్కున్న సీనియర్లు.. బాధితురాలి సోదరుడి ఫిర్యాదుతో వెలుగులోకి
- రంగంలోకి కలెక్టర్, డీఎంఈ..
- హాస్టల్ లో ఆంక్షలు విధిస్తూ ప్రిన్సిపాల్ కీలక నిర్ణయం

04

విద్యా కాశీగా పేరుగాంచిన వరంగల్ లో మరోసారి ర్యాగింగ్ భూతం పడగ విప్పింది. స్థానిక కాకతీయ మెడికల్ కాలేజీ (KMC) ఆవరణలోని బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో సీనియర్ విద్యార్థినులు, జూనియర్లపై ప్రతాపం చూపడం కలకలం రేపింది. కేవలం బస్సు ఖర్చుల విషయంలో మొదలైన చిన్నపాటి వివాదం, ర్యాగింగ్ ఫిర్యాదు వరకు వెళ్లి చివరకు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకునేలా చేసింది.



# మెట్రో రెండో దశకు అనుమతివ్వండి

- కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- ఢిల్లీలో కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ముఖ్యమంత్రి భేటీ
- 122.9 కి.మీల విస్తరణ.. రూ.38,595 కోట్ల అంచనా వ్యయం
- జాయింట్ వెంచర్ గా పట్టాలెక్కించండి..
- డీపీఆర్ ను వెంటనే ఆమోదించాలని కోరిన రేవంత్
- ఫేజ్-1ను అందుకే స్వాధీనం చేసుకున్నాం : కేంద్రమంత్రికి వివరణ

04



# నాలుగేండ్ల పొద్దు.. ఆలయాలు ఎక్కడా?

ఆలయాలే హిందువుల సంస్కృతి సాంప్రదాయాలకు తార్కాణాలు. ఆలయాల్లోనే హైందవ సంస్కృతి ఇమిడి ఉంది. అందుకే మారుమూల పల్లెల్లో సైతం ఆలయాలు నిర్మిస్తారు. యావత్ భారతదేశంలో హనుమంతుడి విగ్రహం లేని ఊరు ఉండదు. ఆలయాలు దేదిప్యమానంగా వైభవంగా నిర్మించుకొని పెద్ద ఎత్తున ఊరుఊరే పండగ చేసుకుంటారు. మరి ఆ గ్రామంలో ఎందుకో నాలుగేళ్ల పొద్దుగా నిర్మిస్తున్నా ఆలయాలు ప్రజలకు అందుబాటులోకి రాని దుస్థితి. ఇందులో ఎవరిని తప్పడుగా చూపించడం కంటే సమన్వయలోపం, ప్రణాళిక, ఒంటెద్దుపోకడుల, నియంతృత్వ విధానాలు, లేని కార్యచరణ అంశాలే స్పష్టంగా కనిపిస్తోంది.



2

- ఇంటికి రూ.3వేలు ఖరారు, ఉద్యోగస్తులకు అదివేరే లెక్క
- రూ.10వేలు, రూ.25వేల నుంచి రూ.50వేలు, రూ.1లక్ష ఇచ్చినవారు సైతం ఉన్నారు
- నూతన విగ్రహాలకు దాతలు, ధ్వజస్తంభం దాతలు వేరే
- కట్టుబడి, పురోహితుడు, స్తపతి ఖర్చుకే ఈ విరాళాలు..?
- లక్షల వ్యవహారం చేస్తున్నా కనీసం కమిటీని అనౌన్స్ చేయలేని దుస్థితి
- 2023లో నాటి సర్పంచ్ నేతృత్వంలో కమిటీ, అనైక్యతతో విచ్ఛిన్నం
- గతేడాది కొత్త కమిటీ ఏర్పాటు
- కమిటీలో సభ్యత్వానికి పార్టీల నేతలకు రూ.20వేలు, యువజనులకు రూ.10వేలు
- నగదు కట్టినవారికే కొత్త కమిటీలో సభ్యత్వం

వివరాలు 2వ పేజీలో..

# నాలుగేండ్ల పొద్దు.. ఆలయాలు ఎక్కడా?

## నూతన ఆలయాల పేరుతో నాలుగేళ్లుగా విరాళాల సేకరణ

ఆలయాలే హిందువుల సంస్కృతి సాంప్రదాయాలకు తార్కాణాలు. ఆలయాల్లోనే హైందవ సంస్కృతి ఇమిడి ఉంది. అందుకే మారుమూల పల్లెల్లో సైతం ఆలయాలు నిర్మిస్తారు. యావత్ భారతదేశంలో హనుమంతుడి విగ్రహం లేని ఊరు ఉండదు. ఆలయాలు దేదిప్యమానంగా వైభవంగా నిర్మించుకొని పెద్ద ఎత్తున ఊరుఊరే పండగ చేసుకుంటారు. మరి ఆ గ్రామంలో ఎందుకో నాలుగేళ్ల పొద్దుగా నిర్మిస్తున్నా ఆలయాలు ప్రజలకు అందుబాటులోకి రాని దుస్థితి. ఇందులో ఎవరిని తప్పడుగా చూపించడం కంటే సమన్వయలోపం, ప్రణాళిక, ఒంటెద్దుపోకడుల, నియంతృత్వ విధానాలు, లేని కార్యచరణ అంశాలే స్పష్టంగా కనిపిస్తోంది.

**ప్రభాత గమనం కేసముద్రం:**

మానుకోట జిల్లా కేసముద్రం మండలంలోని ఓ గ్రామంలో పెద్దమనుషులు ముందటేసుకున్న ఆలయాలు నాలుగేళ్లుగా పూర్తి కావడం లేదు. ''శివాయలం, రామాలయం, ముత్యాలమ్మ తల్లి ఆలయం, బొడ్రాయి పున:నిర్మాణం'' అంశాలను చేరుస్తూ పెద్దపోస్టర్లు నాలుగేళ్ల క్రితం కొట్టించారు. ఇంటింటికి అంటించారు. నాడు ఉన్నటువంటి గ్రామ సర్పంచ్ నేతృత్వంలో వాళ్ల పార్టీ, ఇతర పార్టీలు, కుల సంఘాలు పెద్దలతో అందరిని భాగస్వామ్యం చేస్తూ కమిటీ ఏర్పాటు చేశారు. అయితే ఈ కమిటీని నాడు అధికారికంగా ఫలానా సభ్యులతో కమిటీ ఏర్పడిందని ఎక్కడా చెప్పలేదు. అనంతరం ఈ కమిటీ గ్రామంలో విరాళాలు సేకరణ చేసింది. ఖచ్చితంగా ఇంటికి రూ.3వేలు ఇవ్వాలని ఖరారు చేశారు. అది కుల సంఘాల పెద్దలే వసూలు చేసుకొని రావాలని నిర్ణయించారు. అయితే విరాళాల్లో ఇచ్చినవాళ్లు అంతకు మించే ఇచ్చారు. రూ.10వేలు, రూ.20వేలు, రూ.25వేలు, రూ.30వేలు, రూ.50వేలు, రూ.1లక్ష చొప్పున విరాళాలు ఇచ్చినవాళ్లు కూడా ఉన్నారట. ఉద్యోగులకు ఒకరంగా, సామాన్యులకు ఒకరకంగా నగదు ఇవ్వాలని నిర్ణయించారు. ఇకపోతే గత 2023 మార్చి 31న ఇదే కమిటీ గ్రామ దేవతగా ఉండే ముత్యాలమ్మ తల్లి ఆలయానికి శంకుస్థాపన చేశారు. పనులు మొదలు పెట్టారు. ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే.. ఆ గ్రామంలో ముత్యాలమ్మ తల్లి ఎనకటి నుంచి ఉంది. కానీ అమ్మవారి ఆలయానికి వెళ్లేందుకు దారి సౌకర్యం లేకపోవడంతో మేయిన్ రోడ్డుకి తీసుకొచ్చుకుందామనుకొని నిర్ణయిచుకొని ఓ దాత ముందుకొస్తే అక్కడ అమ్మవారి సన్నిధికి శంకుస్థాపన పూజచేశారు.

### రామాలయం, శివాలయం

ఇక గ్రామంలోని నడిబొడ్డున కాకతీయుల నాటి శివాలయం ఉంది. పూర్వకాలం నుంచి అక్కడే గ్రామానికి చెందిన శివభక్తులు మాలలు వేసుకోవడం ఇరుముడులు కట్టుకోవడం చేస్తుంటారు. ఈ ఆలయాన్ని 2017లో ఓ పీఠాధిపతి వచ్చిన పున:ప్రతిష్ట చేసుకుంటే వెయ్యి ఆలయాలు కట్టిన పుణ్యం వస్తుందని చెప్పారు. ఆనాడు ఉన్నపెద్దవాళ్లే నేటి కమిటీలో ఉన్నారు. అయితే వాళ్లు ఆరోజుల్లో ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు. అంతటితో ముత్యాలమ్మ ఆలయానికి శంకుస్థాపన చేసిన కొన్ని రోజుల తేడాతోనే అదే 2023లో రామాలయం, నూతన శివాలయానికి శంకుస్థాపన చేసి పనులు షూరూ చేశారు. ఈ నిర్మాణాలు ఇప్పుడిప్పుడే పూర్తయ్యే పరిస్థితికి వచ్చింది. పూర్తిస్థాయిలో మాత్రం వాటిని సిద్ధం చేయలేదు.

### ముహూర్తాలు బేఖాతరు

కొత్తకమిటీ శివాలయం, రామాలయాల ప్రారంభోత్సవానికి ముహూర్తాలు పెట్టించాయి. గత మార్చి 13న ముహూర్తం ఖరారు చేశారు. ఏప్రిల్ 27నుండీ మే 1వరకు గొప్పగా ఆలయాలని ప్రారంభం చేయాలని నిర్ణయించారు. ఇవాళ్టికి కూడా ప్రారంభం జరగలేదు. ఎందుకంటే కట్టిన ఆలయాలని పూర్తిస్థాయిలో పనులు చేయలేదు. నవగ్రహాల ఆలయం, గుడి ప్రహరీ గోడ, గుడిలో టైల్స్, గుడి గ్రౌండ్ లో టైల్స్, ఆలయాలకి విద్యుత్ సౌకర్యం ఏవి చేయకుండానే ముహూర్తం పెట్టారు. ఇలా ఎవరైనా చేస్తారా.?, ఇప్పుడు మళ్లీ కొత్త ముహూర్తాలు అంట..



### బొడ్రాయి వివాదం

బొడ్రాయి విషయంలో అదే గ్రామంలో కొంత వివాదం చెలరేగింది. ఎందుకంటే గ్రామంలో ఉన్నటువంటి బొడ్రాయి ఎప్పుడు ఏకాలంలో ఎవరు వేశారో తెలియదు. అలాంటి బొడ్రాయిని తీసి కొత్తది వేయాలని కమిటీ నిర్ణయం. అయితే తోలుత కొట్టించిన పోస్టర్‌లో బొడ్రాయి పున:నిర్మాణం అనే కొట్టించారు. అది చూసే గ్రామంలో ఉన్నదాన్నే పునరుద్ధరిస్తారు కదా అనుకున్నారు. కానీ ఇప్పుడు నూతన బొడ్రాయి వేస్తాం.. అక్కడి నుంచి బొడ్రాయిని తీయడమే అని పట్టుపట్టి కూర్చున్నారు. దీన్ని గ్రామానికి చెందిన పలువర్గాల వారు వ్యతిరేకించారు. గ్రామంలో అన్యవర్గాల ప్రార్థనకు ఉన్న ప్రదేశంలోనే వేయాలన్నది కమిటీ పట్టు. అసలు బొడ్రాయిని తీయొద్దని గ్రామంలోని ముసలి,ముతక, ఆడబిడ్డల మాట. దీన్ని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న పరిస్థితి. శివాలయాన్ని చూడటానికి వచ్చిన పీఠాధిపతినే నాడు 2017లో బొడ్రాయిని చూసి ఎంతో పుణ్యమైనది, బలమైనది దీన్నిమాత్రం కదిలించకండి అని చెప్పారు. ఇది ఆ కమిటీలో ఉన్న వాళ్లకి కూడా తెలుసు. ఓ పీఠాధిపతి మాటలను వినకుండా అగ్రవర్ణానికి చెందిన పురోహితుడి మాటలతో బొడ్రాయిని కబలించే ప్లాన్ నేడు చేస్తున్నారు. ఈ అంశంపై ఇటీవల గ్రామానికి చెందిన ఓ యువజన సంఘం కూడా గ్రామ పెద్దలకు వినతిపత్రం ఇచ్చింది. ఆ విజ్ఞప్తిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఎందుకు బొడ్రాయి తీస్తున్నారో చెప్పండి అంటే చెప్పలేని దుస్థితి. కమిటే ఊరు.. ఊరే కమిటీ అంటూ నియంత ధోరణిలో పలువురు ప్రవర్తించడం తీవ్ర విమర్శలకు దారి తీస్తున్న పరిస్థితి.

### లోపించిన పాదర్శకత

గ్రామంలో నాలుగేళ్ల పొద్దుగా కడుతున్న ఈ ఆలయాలపై నేటికి ప్రజలకు అయోమయం గందరగోళం ఉంది. ఎప్పుడు పూర్తి చేస్తారో తెలియదు. ఎందుకు మొదలుపెట్టారో అర్థం కాదు. లక్షలాది రూపాయలు వసూలైన నేడు రూపాయి లేదని ప్రచారం. వచ్చినది ఎంత, ఖర్చు అయినది ఎంత..? స్తపతికి ఒప్పుకున్నది ఎంత, పురోహితుడికి ఇవ్వాల్సింది ఎంత..? దాతలుగా వచ్చిన వాళ్లు ఎవరు, ఇవన్నీకంటే ముందు అసలు కమిటీ బాడీ ఎవరు.. ?, బొడ్రాయిని మినహాయించి రామాలయం, శివాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన అభ్యంతరం ఏంటి..?, అనే ప్రశ్నలు అనేకం ఉన్నాయి. కనీసం ఆలయాలు పూర్తిస్థాయిలో పూర్తి చేయక ముందే పార్టీలు చేసుకున్నారన్న వాదనలూ ఉన్నాయి. వీటన్నంటికి సమాధానం చెప్పేవారే లేరు. ఇదంతా మండలంలోని ఓ గ్రామంలో నాలుగేళ్ల పొద్దుగా ఆ గ్రామ రాజకీయ నేతలు ఆడుతున్న చదరంగం. ప్రజలను అయోమయానికి గందరగోళానికి గురి చేస్తున్న పరిస్థితి. నిజంగా సేవకులే అయితే.. ప్రజలకు సమాధానం చెప్పుకోవడానికి వచ్చిన అభ్యంతరం ఏంటి..? ఈ తతంగంపై ఎవరైనా యువకులు ప్రశ్నిస్తే వారిని తప్పుగా చిత్రీకరించడం.. లేని ఆరోపణలు మోపడం, రాజకీయరంగు మాటున ఆలయాలను పూర్తి చేయకుండా రాజకీయ పలుకుబడి, నాపేరే శిలాఫలకాలపై శాశ్వతంగా ఉండాలనే కుట్రలు ఈ కమిటీలో ఉన్నవాళ్లే పడుతున్నారు. ఇది అర్థంకానీ సామాన్య జనం వాళ్లని గుడ్డిగా నమ్ముతున్నారు. ఆ గ్రామంలో అనాది కుట్రరాజకీయం ఇదేనట.. ఆ నేతల తంతూ అదేనట.

### ఓ పురోహితుడికి అవమానం:

ఇక్కడ ఓ తతంగం జరిగింది గ్రామానికి చెందిన ఓ పురోహితుడికి అవమానం జరిగింది. గ్రామంలో ఉండే పురోహితుడు ఓ వృత్తి వర్గానికి చెందినవారు. అయితే అమ్మవారి ఆలయ నిర్మాణ శంకుస్థాపన పూజకు తనని పిలిచి ముహూర్తం పెట్టించుకొని, పూజలు చేయించుకున్నారు. ఇక్కడ కమిటీ అనుకునేవారిలో కొందరికి అగ్రవర్ణం పురోతుడి మీద మక్కువ ఏర్పడి.. మనకు ఈ వృత్తి పురోహితుడు వద్దు.. అగ్రవర్ణ పురోహితుడే కావాలని నిర్ణయం తీసుకున్నారు. నాడు అక్కడ తన ప్రవృత్తికి చెందిన పురోహితుడు మనస్థాపంతో అవమాన భారంతో దుఃఖాన్ని దిగమింగుకొని ఇంటికి వెళ్లిన పరిస్థితి. స్వాతంత్ర్యం వచ్చిన 75ఏళ్ల తర్వాత ఇది ఒకవర్గాన్ని చూసి పురోహితుడిగా పిలిచి అవమానించడం ఎంత వరకు సమంజసమో అర్థం చేసుకోండి. తాను కేవలం నా గ్రామస్తులే కదా అనుకొని ఎలాంటి శాఖాపరమైన చర్యలకు వెళ్లకుండా ఉండిపోయాడు.

- ఇంటికి రూ.3వేలు ఖరారు, ఉద్యోగస్తులకు అదివేరే లెక్క
- రూ.10వేలు, రూ.25వేల నుంచి రూ.50వేలు, రూ.1లక్ష ఇచ్చినవారు సైతం ఉన్నారు
- నూతన విగ్రహాలకు దాతలు, ధ్వజస్తంభం దాతలు వేరే
- కట్టుబడి, పురోహితుడు, స్తపతి ఖర్చుకే ఈ విరాళాలు..?
- లక్షల వ్యవహారం చేస్తున్నా కనీసం కమిటీని అనౌన్స్ చేయలేని దుస్థితి
- 2023లో నాటి సర్పంచ్ నేతృత్వంలో కమిటీ, అనైక్యతతో విచ్ఛిన్నం
- గతేడాది అవే పనులకు కొత్త కమిటీ ఏర్పాటు
- కమిటీలో సభ్యత్వానికి పార్టీల నేతలకు రూ.20వేలు, యువజనులకు రూ.10వేలు
- నగదు కట్టినవారికే కొత్త కమిటీలో సభ్యత్వం
- మాజీలకు కమిటీలో అమిత గౌరవం
- నాడు, నేడు నేటికి ఆ కమిటీని అధికారికంగా చెప్పని దుస్థితి
- ఎవరి బాధ్యతలేంటో నేటికి తెలియని వైనం
- ఊరికి మంచి, సేవ చేస్తున్నామంటూ పైపై వాదనలు
- చేతిలో చిల్లిగవ్వలేదంటూనే ముహూర్తాలు
- పెట్టిన ముహూర్తానికి కాలేదని మళ్లీ ముహూర్తాలు
- శివాలయం ఉండగా మరో శివాలయం
- ముత్యాలమ్మ ఆలయం ఉండగా మరో ముత్యాలమ్మ ఆలయం
- ఎప్పుడో వేసినా బొడ్రాయి, చరిత్ర ప్రజలెవరికీ తెలియదు
- బొడ్రాయి తీయడాన్ని వ్యతిరేకిస్తున్న పలువురు స్థానికులు
- ప్రస్తుతం ఉన్న బొడ్రాయినే ఉంచాలని ప్రజలు కోరిక
- అనాదిగా ఉన్న ఆలయాల్లో నూతన ధ్వజస్థంబం, ఆలయాల్లో పూజలే ప్రజల కోరిక
- ఎవరు చెప్పారో ఎవరి నిర్ణయమో తెలియదు 2023 మార్చి 31న మూడుగుళ్లకు శంకస్థాపనలు
- అందులో వివాదం అంచున ముత్యాలమ్మ ఆలయం నిర్మాణం
- కొత్తగుడిలో అమ్మవారి ఎనకటి విగ్రహం, పాతగుడిలో అమ్మవారి నూతన విగ్రహం
- కాకతీయుల నాటి శివాలయాన్ని కాదని కొత్త శివాలయం నిర్మాణం
- పురాతన ఆలయానికి పున:ప్రతిష్ఠ చేస్తే పుణ్యమొస్తుందన్న ఓ పీఠాధిపతి
- పీఠాధిపతి మాటలను సైతం పక్కకు పెట్టిన నేతలు
- 2023 నాటి పాతకమిటీ నిర్ణయాలనే అమలు చేస్తున్న నూతన కమిటీ
- అసలు మూడు ఆలయాల అంచనా బడ్జెట్ ఎంత..? అవుతున్న ఖర్చు ఎంత..?



### కొత్త ఆలయంలో పాత విగ్రహం.. పాత ఆలయంలో కొత్త విగ్రహం

మొదలెట్టిన మూడు ఆలయాల్లో తోలుత ప్రారంభించిన ఆలయం అమ్మవారిది. ఈ గ్రామానికి ముత్యాలమ్మ తల్లి ఓ వందేళ్ల క్రితం పొలిమెరలో ఉన్నటువంటి ఏటికట్టులో లభ్యమైన విగ్రహం. అప్పటి పెద్దమనుషులు గ్రామానికి పొలిమెర దూరంలో కొలువుంచారు. అయితే అప్పటి నుంచి అక్కడే ఉన్నటువంటి ఆలయానికి మొక్కులు చెల్లిస్తున్నారు. ఈ నూతన కమిటీ కొత్తగుడిని గ్రామానికి మేయిన్ రోడ్డులో నిర్మించింది. నిర్మాణం పూర్తి చేసింది. గొప్పగా ఆలయ ప్రారంభోత్సవం చేశారు. ఇక్కడ కూడా గ్రామానికి చెందిన ఓ సహృదయుడిని అవమానించింది ఈ కమిటీ.. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు తన బంధువుల ద్వారా విరాళం సేకరించి వారిపేరుపై విద్యార్థులకు స్థలాన్ని ఇప్పించారు. గ్రామంలోని నేటి ప్రాథమిక పాఠశాల స్థలం అదే. అలాంటి వ్యక్తిపై కూడా నెపం మోపారు. తను స్థలం ఇవ్వని కారణంగానే కొత్తగుడి కట్టాం అన్నారు. ఊరు ఊరంతా తనపై దుష్ప్రచారం చేశారు. దీన్ని గమనించిన ఓ మీడియా వ్యక్తి తన దగ్గరికి వెళ్లి మౌకిక ఇంటర్వ్యూ తీసుకొని వాస్తవాన్ని ప్రజలకు చూపించడం జరిగింది. ఇది జీర్ణించుకోలేని నూతన కమిటీ వాళ్లు ఆ మీడియా వ్యక్తిపై పోలీసులకు సైతం ఫిర్యాదు చేశారంటే చూడండి వాళ్ల నియంతృడత్వ ధోరణిలు ఎలా ఉన్నాయో..!. అయితే తన జాగలో ఎప్పటినుంచో ఉన్న అమ్మవారిని ఎందుకు దూరం చేసుకోవాలని అదే పూర్వం నాటి ఆలయంలో కొత్త ముత్యాలమ్మ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దీంతో కొత్తగుడిలో పూర్వం నాటి విగ్రహం, పూర్వం నాటి గుడిలో కొత్త విగ్రహం ఉండి గ్రామంలో రెండు ముత్యాలమ్మ ఆలయాలు ఏర్పాటు జరిగాయి.

### ఆగమ్యగోచరంగా నూతన కమిటీ

పాత కమిటీ అనైక్యతతో ఓ రెండున్నరేళ్లకు విచ్ఛిన్నం అయింది. సక్యత లేక ఆలయాలు పూర్తయితే ఆ పెద్దమనిషికి ఎక్కడ పేరు వస్తుందోనని గమనించిన పలువురు పార్టీ నేతలు తనకు సహకరించలేదు. దీంతో విసుగు చెందిన తాను.. వీళ్లతో ఎగలేనని చెప్పేసి కమిటీ నుంచి డ్రాప్ అయ్యారు. అంతటితో నూతన కమిటీ ఏర్పాటుకు ఆజ్యం పడింది. అయితే ఈ నూతన కమిటీలో సభ్యుడి ఉండాలంటే కనీసం రూ.20వేలు ప్రధాన పార్టీలు అభ్యర్థులు కట్టాలి, యువజన సంఘాల నేతలయితే రూ.10వేలు కట్టాలని నిర్ణయించి గ్రామంలోని ప్రధాన పార్టీల అభ్యర్థులు, పలువరు యుజవన సంఘాల నేతలు సభ్యులుగా కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ ఏర్పాటు సందర్భంలో చాలా స్పష్టంగా మాట్లాడిన మాటలు.. ఇప్పటి వరకు వచ్చిన చందాల వివరాలు గ్రామస్తులకు చెప్పాలి, ఏరూపాయి ఇవ్వనప్పుడు గ్రామంలో మైక్ లో పెడబొబ్బలు పెట్టి చదవిన మనం.. ఇవాళ పాత కమిటీ పోయి కొత్త కమిటీ ఏర్పాటు జరిగిన తర్వాత ఈ వివరాలు ప్రజలకు చెప్పకపోతే జనం విరాళాలు ఇచ్చే పరిస్థితి లేదని.. అందుకు పారదర్శకతతో ముందుకు వెళ్లాలని అనుకున్నారు. కొత్త కమిటీ పేరుపై బ్యాంక్ అకౌంట్ తీయాలని, వచ్చిన ప్రతి నగదు తీర్మానం చేసి కమిటీ లెటర్ హెడ్ ద్వారా ముఖ్యులు సంతకాలు చేసిన తర్వాతనే నగదు విత్ డ్రా చేయాలని నిర్ణయించారు. నూతన కమిటీని రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నారు. మొత్తం 30 నుంచి 45 మందితో ఏర్పడిన కమిటీ ఈ నిర్ణయాలు తీసుకుంది. అయితే ఈ కమిటీ ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా.. కమిటీ పూర్తి బాడీ వివరాలు ప్రజలకు తెలియదు. ఏ వ్యక్తికి ఏ బాధ్యత ఉంది.. ఎవరు ఏ బాధ్యత నిర్వర్తిస్తున్నారో... కనీసం మీడియా వ్యక్తులకు కూడా చెప్పలేని పరిస్థితి. గ్రామానికి చెందిన సోషల్ మీడియా వాట్సప్ గ్రూప్ లలో పలువురు యువకులు అడిగానా చెప్పలేని దుస్థితి. బయటి నుంచి ఎవరైనా మీడియా వాళ్లు కాల్ చేసి ఏం జరుగుతుందన్నా ఊర్లో అని అడిగితే మా ఊరు మా పర్సనల్ అంటూ బుకాయించడం. కమిటీలో సభ్యత్వం కోసం నగదు కట్టిన సభ్యుడే కమిటీ ఎవరని అడిగితే చెప్పలేని పరిస్థితి. అదేవిధంగా కొత్త కమిటీ కూడా గ్రామంలో విరాళల సేకరణ చేసింది. హైదరాబాద్ ప్రాంతాల వరకు వచ్చి విరాళాలు సేకరించారు. అయితే కమిటీ ఏర్పాటు నాడు చెప్పిన విధంగా.. నేటికి ప్రవర్తించలేదు. కార్యచరణ లేదు, ప్రణాళిక లేదు.. ఒంటెద్దు పోకడలతో కమిటీలో ఓ ముగ్గురు, నలుగురు చెప్పినట్టుగానే ఆ నలభై మంది వినాల్సిన పరిస్థితులు తీసుకొచ్చారు. వారి సొంత అభిప్రాయాలను ఊరుమీద రుద్దుతున్నటువంటి పరిస్థితి.



# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

మహబూబాబాద్ మే6(ప్రభాత గమనం):

వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని,ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ గంగారం, మహబూబాబాద్ మండలాలలో విస్తృతంగా పర్యటించారు,గంగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, మందుల స్టాక్, సిబ్బంది హాజరు,రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడి అందిస్తున్న వైద్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్, వారిగా వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, వేసవి తీవ్రత లో తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు తెలియపరచాలని, ఓఆర్ఎస్, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, జిల్లాలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి, మాత, శిశు మరణాలను తగ్గించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక నిఘ పెట్టి గమనిస్తూ ఉండాలని, హిట్ వే ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి అవసరమైతే తప్ప బయటికి వెళ్లకుండా చూడాలని, షెడ్యూలు ప్రకారం వైద్య సేవలను కొనసాగించాలని అన్నారు. మహబూబాబాద్ మండలం అమనగల్, పర్వతగిరి గ్రామాలలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లు కేంద్రాలను సందర్శించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన ప్రకారం కొనుగోలు చేసి వెంటవెంటనే మిల్లులకు తరలించాలని, ప్రస్తుతం అకాల వర్షాలు పడే సూచన ఉన్నందున వ్యవసాయ శాఖ అధికారులు రైతులను అప్రమత్తం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్స్, సిద్ధంగా ఉంచుకోవాలని, త్రాగునీరు, టెంట్, చైర్స్ వైద్య సేవలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సహకార 151, ఐకెపి 53, మెప్మా1, గిరిజన కార్పొరేషన్ 8, శాఖల ఆధ్వర్యంలో మొత్తం (213) కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందని అట్టి కేంద్రాల ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు, జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల నిర్వహణ, ధాన్యం కొనుగోళ్ల లో రైతులను ఇబ్బంది పెట్టితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి తద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు ధాన్యం కొనుగోళ్లు, రవాణా తదితర సంబంధిత విషయాలలో సమస్యలు ఉంటే వెంటనే 7995050789 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహారావు, తహసిల్దార్లు, బాలకిషన్, రాజేశ్వరరావు, ఎంపీడీవో వైష్ణవి, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గార్ల సొసైటీ చైర్మన్‌గా తిరిగి బాధ్యతలు చేపట్టిన వడ్లమూడి దుర్గాప్రసాద్

గార్ల, మే 06:(ప్రభాత గమనం)

రాష్ట్ర హైకోర్టు తీర్పుతో గార్ల మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) చైర్మన్‌గా వడ్లమూడి దుర్గాప్రసాద్ బుధవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. న్యాయపోరాటంలో విజయం సాధించి, కోర్టు ఉత్తర్వులతో తిరిగి పీఠాన్ని అధిరోహించిన ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధుల నుండి ఘనస్వాగతం లభించింది.దుర్గాప్రసాద్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గార్ల సహకార సంఘం కార్యాలయం సందడిగా మారింది. చట్టం ముందు విజయం లభించిందన్న ఆనందంతో పలువురు నేతలు ఆయనను కలిసి అభినందనల వర్షం కురిపించారు.ఈ సందర్భంగా దుర్గాప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బానోత్ మోతిలాల్ (చిన్న బంజర సర్పంచ్), భూక్యా రామ్ సింగ్ (మర్రిగూడెం సర్పంచ్), షేక్ యాకూబ్ పాషా (కాంగ్రెస్ సీనియర్ నేత), భూక్యా బాబూలాల్, కేలోత్ భద్ర తదితర ముఖ్య నేతలు ఉన్నారు.వీరంతా చైర్మన్‌కు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా దుర్గాప్రసాద్ గారు మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ఏసీబీ కి చిక్కిన బోధన్ ఎస్సై

- రూ.7 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

నిజామాబాద్ మే6 (ప్రభాత గమనం) :

లంచం తీసుకుంటుండగా అవినీతి శాఖాధికారులు బోధన్ ఎస్ఐ 1 భాస్కర చారీ ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ 1 పనిచేస్తున్న బాస్కర చారి ఒక వ్యక్తి నుంచి రూ.7 వేల లంచం తీసుకుంటుండగా నిజామాబాద్ రెంజ్ ఎసిబి డిఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు.ఒక సివిల్ వివాదానికి సంబంధించిన విషయంలో లేదా పాత కేసులో సెక్షన్ మార్పు కోసం ఈ లంచం డిమాండ్ చేసినట్లు ప్రాథమిక సమాచారం. ఆయనపై అవినీతి నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు.

# తట్టుపల్లిలో ఎర్ర దౌర్జన్యం

- నిరుపేద కుటుంబంపై సీపీఎం నాయకుల దాష్టీకం
- వృద్ధులని చూడకుండా రక్తం వచ్చేలా దాడి
- ప్రాణభయంతో గ్రామాన్ని వదిలిన బాధితులు

మహబూబాబాద్ మే6(ప్రభాత గమనం):

కురవి మండలం తట్టుపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ నాయకులు నిరుపేద కుటుంబానికి చెందిన జక్కుల నర్సయ్య, వీరమల్లుల నివాసంపై రాజకీయ పలుకుబడితో విరుచుకుపడ్డారు. కేవలం ఒక సాదా రేకుల ఇల్లు తప్ప మరే ఆస్తి లేని ఆ నిరుపేద కుటుంబాన్ని రోడ్డున పడేయడమే లక్ష్యంగా 'ఎర్ర' దళం దౌర్జన్యానికి దిగడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. మంగళవారం బాధితులు నర్సయ్య, వీరమల్లులు తమ ఆవేదనను పత్రికా విలేఖరుల ముందు వెళ్లగక్కారు.

### ఆక్రమణే లక్ష్యం... హత్యాయత్నానికి ప్లాన్

జక్కుల నర్సయ్యకు చెందిన ఇంటి స్థలాన్ని (ఇంటి నెం: 3-56) ఎలాగైనా ఆక్రమించుకోవాలనే కుట్రతో అదే గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు కొల్లూరి రమేష్, కొల్లూరి వెంకన్న మరో వ్యక్తి సిలువేరు కొమురయ్యలు గత కొంతకాలంగా వేధింపులకు పాల్పడుతున్నారని, చట్టబద్ధమైన రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు ఉన్నా, రాజకీయ అండతో వారు భూ కబ్జాకు యత్నిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనే వీరిపై FIR నం. 305/2024 నమోదైనప్పటికీ, చట్టాన్ని, పోలీసులను ఏమాత్రం లెక్కచేయకుండా మరింత క్రూరంగా వ్యవహరిస్తున్నారని, బాధితుడు వీరమల్లు పొట్టకూటి కోసం సంచార వ్యాపారం చేస్తూ ఊరిలో లేని సమయం చూసి,వృద్ధ తల్లిదండ్రులపై ఈనెల 2న నిందితులు పథకం ప్రకారం ఇంటిపై దాడి చేశారు. 75 ఏళ్ల వృద్ధుడు జక్కుల నర్సయ్య, 70 ఏళ్ల వృద్ధురాలు దర్గమ్మ ఒక స్త్రీ అని కూడా చూడకుండా రాక్షసంగా కొట్టారు. వృద్ధులను రక్తం వచ్చేలా బాది, ఇల్లు వదిలి వెళ్లకపోతే ప్రాణాలతో ఉంచబోమని చంపేస్తామని బెదిరించారని వారు ఆరోపించారు.

### పోలీసులు స్పందించకుంటే చావే శరణ్యం

"మేము పేదవాళ్లం.. మాకున్నది ఈ ఒక్క చిన్న ఇల్లు మాత్రమే. సిపిఎం పార్టీ పలుకుబడితో మమ్మల్ని సొంత గ్రామంలో బ్రతకనివ్వడం లేదు. గ్రామానికి వస్తే చంపేస్తామని బెదిరిస్తుంటే ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదు" అని బాధితులు జిల్లా ఎస్పీ తక్షణమే స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమ ప్రాణాలకు, ఆస్తికి రక్షణ కల్పించాలని వారు ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో వేడుకున్నారు. వీరు గతంలో అనేక నేరాలకు పాల్పడిన వారు కనుక పోలీసులు వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేదంటే తమకు ఆత్మహత్యే శరణ్యమని బాధితులు వివరించారు.



తట్టుపల్లిలో 'ఎర్ర' దౌర్జన్యం!
సిపిఎం దాష్టికం - ఖండించండి!

నిరుపేద కుటుంబంపై హత్యాయత్నం - వృద్ధ తల్లిదండ్రులపై అమానుష దాడిని ఖండించండి!

* సిపిఎం నాయకుల అక్రమాలు: నిరుపేద జక్కుల నర్సయ్య, వీరమల్లులకు చెందిన వీరమల్లులకు చెందిన ఇంటి స్థలాన్ని (ఇంటి నెం: 3-56) ఆక్రమంచడానికి కుట్ర.

* రాజకీయ పలుకుబడితో భూ కబ్జా: సిపిఎం నాయకుల దౌర్జన్యం నశించాలి!

* నేరపూరితమైన దాడి:

* వృద్ధులపై అమానుషం: 75 ఏళ్ల నర్సయ్య, 70 ఏళ్ల దర్గమ్మలను రక్తం వచ్చేలా కొట్టిన సిపిఎం నాయకులు.

తీవ్రమైన బెదిరింపులు:

* చట్టం అంటే లెక్కలేదు: గతంలో నమోదైన FIR (305/2024) ని కూడా లెక్కచేయని దాష్టికం.

** దాడి చేసిన వారు: కొల్లూరి రమేష్, వెంకన్న.

* ప్రాణహాని బెదిరింపులు: ఇల్లు వదిలి వెళ్లకపోతే చంపేస్తామని, గ్రామానికి వస్తే కొడతామని బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

* చట్టం అంటే లెక్కలేదు: గతంలో నమోదైన FIR (305/2024) ని కూడా లెక్కచేయని దాష్టికం.

## మా డిమాండ్లు:

1. జిల్లా ఎస్పీ గారు వెంటనే జోక్యం చేసుకుని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
2. వృద్ధ దంపతులపై దాడి చేసిన సిపిఎం నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలి.
3. బాధితుడు వీరమల్లు కుటుంబానికి ప్రాణ రక్షణ మరియు ఆస్తి రక్షణ కల్పించాలి.
4. 'సీనియర్ సిటిజన్ యాక్ట్' కింద బాధితులకు న్యాయం చేయాలి.

నిరుపేద కుటుంబానికి అండగా నిలబడదాం! భూ కబ్జాదారులను తిప్పికొడదాం! — తట్టుపల్లి గ్రామ ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు.

# సీపీ 'సుమతి' అర్ధరాత్రి ఆపరేషన్

- అర్ధరాత్రి ఆకతాయిల ఆటకట్టించిన లేడీ బాస్!
- సామాన్య మహిళలా రోడ్డుపైకి..
- దిల్ సుఖ్ నగర్ మెట్రో స్టేషన్ వద్ద హైడ్రామా
- బస్టాండ్ లో నిల్చున్నది సీపీ అని తెలియక ఆకతాయిల వేధింపులు..
- చివరకు కటకటాల్లోకి 40 మంది 'రోమియోలు'

హైదరాబాద్ (ప్రభాత గమనం):

సినిమాల్లో హీరోలు మారువేషంలో వచ్చి విలన్ల పనిపట్టడం చూస్తుంటాం.. కానీ హైదరాబాద్ నడిబొడ్డున మల్కాజ్‌గిరి సీపీ సుమతి అచ్చం అదే తరహాలో సాహసోపేతమైన 'అర్ధరాత్రి ఆపరేషన్' నిర్వహించి వార్తల్లో నిలిచారు. రాత్రివేళల్లో మహిళలకు రక్షణ కరువైందని వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో వాస్తవాలను తెలుసుకునేందుకు ఆమె స్వయంగా రంగంలోకి దిగారు. ఎటువంటి సెక్యూరిటీ లేకుండా, సాదాసీదా దుస్తుల్లో ఒక సామాన్య మహిళలా దిల్సుంఖ్నదగర్ మెట్రో స్టేషన్, బస్టాండ్ పరిసరాల్లో ఒంటరిగా నిల్చుని పోకిరీల బండారాన్ని బయటపెట్టారు.

### సీపీ అని తెలియక వేధింపులు..

రాత్రి 12 గంటల సమయం.. దిల్సుఖ్నయగర్ బస్టాండ్ వద్ద ఒక మహిళ ఒంటరిగా నిల్చుని ఉండటం చూసిన ఆకతాయిలు తమ 'వికృత' చేష్టలకు దిగారు. అక్కడ నిల్చున్నది ఒక అత్యున్నత పోలీసు అధికారిణి అని తెలియక, బైక్‌లపై వెళ్తున్న కొందరు పోకిరీలు ఆగి మరీ అసభ్యకరంగా మాట్లాడటం మొదలుపెట్టారు. రకరకాల అసభ్య ప్రశ్నలతో, వెకిలి చేష్టలతో ఆమెను చుట్టుముట్టారు. మరికొందరైతే బండి ఎక్కమంటూ అసభ్య పదజాలంతో దూషించారు.

### పోలీసుల మెరుపు దాడి..

మహిళా అధికారిపైనే ఆకతాయిలు ఇంతలా రెచ్చిపోతుంటే, ఇక సామాన్య మహిళల పరిస్థితి ఏమిటని సీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వేధింపులకు పాల్పడుతున్న వారిని గుర్తుపట్టిన వెంటనే, సమీపంలోనే సివిల్ దుస్తుల్లో నిఘా పెట్టిన తన బృందానికి ఆమె సంకేతాలు ఇచ్చారు. ఒక్కసారిగా పోలీసులు మెరుపు దాడి చేసి, సీపీని వేధించిన వారితో పాటు ఆ పరిసరాల్లో తిరుగుతున్న 40 మంది ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.





# మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ తో గార్ల రైతులకు 'మరణశాసనం'

- కేటీఆర్ కు విన్నవించిన బీఆర్ఎస్ నాయకులు

వరంగల్, మే 06 (ప్రభాత గమనం ):

మున్నేరు – పాలేరు లింక్ కెనాల్ నిర్మాణం గార్ల మండల రైతాంగం పాలిట శాపంగా మారబోతోందని, ఈ ప్రాజెక్టు వల్ల వేలాది ఎకరాల సాగుభూమి ఎడారిగా మారుతుందని స్థానిక నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం వరంగల్ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)ను మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పర్యవేక్షణలో జరిగిన ఈ భేటీలో మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు తదితరులు పాల్గొన్నారు.ప్రకృతి సిద్ధంగా ఉన్న నీటి వనరులను మళ్లించడం వల్ల గార్ల మండలంలో భూగర్భ జలమట్టం పూర్తిగా పడిపోతుందని, ఫలితంగా సారవంతమైన భూములు బీడు భూములుగా మారతాయని శీలంశెట్టి రమేష్ వివరించారు.తరతరాలుగా వ్యవసాయంపైనే ఆధారపడి బతుకుతున్న రైతులు, ఈ ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్న 98 జీవోను వెంటనే రద్దు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కేటీఆర్‌ను కోరారు. "గార్ల మండల ప్రయోజనాలను పణంగా పెట్టి చేపడుతున్న ఈ లింక్ కెనాల్ ప్రాజెక్టును మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. రైతుల భూములను కాపాడుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధం."నాయకులు వివరించిన అంశాలను సావధానంగా విన్న కేటీఆర్, సమస్య తీవ్రతపై సానుకూలంగా స్పందించారు. ఈ ప్రాజెక్టు వల్ల జరిగే నష్టంపై తక్షణమే సాగునీటి రంగ నిపుణులతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. రైతు పక్షాన నిలబడి అసెంబ్లీ లోపల, బయట పోరాటం చేస్తామని, సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుడిగ మురళి, బానోత్ బాలు నాయక్, బాదావత్ చంటి, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# గార్ల మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృత పర్యటన

- ఇందిరమ్మ ఇంటి ప్రారంభం, ధాన్యం కొనుగోలు కేంద్రం ఓపెనింగ్

గార్ల, మే 06:(ప్రభాత గమనం):

ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య బుధవారం గార్ల మండలంలో విస్తృతంగా పర్యటించారు. ప్రజా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ పర్యటనలో గృహ ప్రవేశాలు, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించుకున్న ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. గార్ల గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు మంద రజిత రవి నూతన గృహ నిర్మాణం పూర్తి చేసుకోగా, ఎమ్మెల్యే కనకయ్య గారు ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి గృహ ప్రవేశం చేయించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో, వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన కోరారు.గార్ల గ్రామంలోని ప్రసిద్ధ రామాలయంలో జరుగుతున్న నూతన దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచులు గంగావత్ రాంసింగ్, బానోత్ మోతిలాల్, భూక్యా రాంసింగ్, కేలోత్ వీరన్న, గుగులోతు వీర్య, ఉపసర్పంచులు మహమ్మద్ జరీనా బేగం, ఎర్రగడ్డ శ్రీను పాల్గొన్నారు.



# అర్పనపల్లిలో ఆలయ నిర్మాణానికి భూమి పూజ

- శంకుస్థాపన చేసిన సర్పంచ్ చీర వెంకటమ్మ వీరస్వామి

కేసముద్రం, మే 6 (ప్రభాత గమనం):

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామంలో తిరుపతమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి బుధవారం నాడు ఘనంగా భూమి పూజ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ చీర వెంకటమ్మ వీరస్వామిచేతుల మీదుగా భూమి పూజ చేసి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటమ్మ మాట్లాడుతూ.. తిరుపతమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. పాడి పంటలు పండి గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ ఆలయ నిర్మాణం చేపడుతున్నాం" అని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంచ రాధిక శ్రీను, మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, వార్డు సభ్యులు జగన్, బుచ్చివీరం, అశోక్, సారమ్మ, గ్రామ కారోబార్ కందాల రమేష్, బుడిగబోయిన ఉప్పలయ్య, కామగోని సారయ్య, గందసిరి వెంకటాద్రి, తగురు వెంకటనర్సు, కంచ కట్టయ్య, బానోతు లింగ్యా, జటోతు బాలు, యకాంతచారి పాల్గొన్నారు.

# రేవంత్ 'రెన్యూవల్' సీఎం!

## ఆయన ఢిల్లీ దయాదాక్షిణ్యాలపై బతుకుతున్న సీఎం

- కాంగ్రెస్ ది రైతు మేళా కాదు.. అది 'దగా మేళా'
- "రుణమాఫీ చేశామని నిరూపిస్తే ఇప్పుడే రాజీనామా చేస్తా..
- రైతుబంధు ఆపేసి.. రాహుల్ బంధు పేరుతో ఢిల్లీకి మూటలు!
- పోలీసు స్టేషన్లలో విత్తనాల పంపిణీ.. ఇదేనా మీరు తెచ్చిన మార్పు?
- రెండున్నరేళ్లలోనే రూ.3.50 లక్షల కోట్ల అప్పు..
- చెడ్డీ గ్యాంగ్ కంటే కాంగ్రెస్ ముఠా డేంజర్.. వీరికి పిండం పెట్టాల్సిందే!"
- కాళేశ్వరంపై అధికార పార్టీ అబద్ధాలు తేలిపోయాయి..
- కేసీఆర్ పథకాలను కేంద్రం కాపీ కొడితే.. రేవంత్ తుంగలో తొక్కారు
- వరంగల్ రైతు సంగ్రామ సభలో కేటీఆర్ నిప్పులు



**వరంగల్ , మే 6 ( ప్రభాత గమనం):**

రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి రైతు నినాదం మిన్నంటింది. వరంగల్ చారిత్రక గడ్డపై బీఆర్ఎస్ నిర్వహించిన 'రైతు సంగ్రామ సభ' కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే వేదికగా మారింది. ఈ సభలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) ప్రసంగిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ అధిష్టానంపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి పూర్తిస్థాయి ముఖ్యమంత్రి కాదని, ఆయన కేవలం ఢిల్లీ దయాదాక్షిణ్యాలతో నెట్టుకొస్తున్న 'రెన్యువల్ సీఎం' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### రుణమాఫీపై బహిరంగ సవాల్

"అధికారంలోకి వస్తే ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు రైతులను నిలువునా ముంచుతోంది" అని కేటీఆర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి ఒక బహిరంగ సవాల్ విసిరారు. "రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరిగిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరూపిస్తే, నేను తక్షణమే నా పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుండి తప్పుకుంటా. ఈ ఛాలెంజ్‌ను స్వీకరించే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా?" అని ప్రశ్నించారు. రుణమాఫీ కాక, వడ్డీలు పెరిగిపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుబంధును 'రాహుల్‌బంధు'గా మార్చారు

తెలంగాణ రైతులకు గర్వకారణమైన రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. "కేసీఆర్ హయాంలో రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు పడేవి. కానీ నేడు రేవంత్ రెడ్డి ఆ నిధులను ఢిల్లీకి తరలిస్తున్నారు. ఇది రైతుబంధు కాదు.. రాహుల్‌గాంధీకి కడుతున్న 'రాహుల్‌బంధు' (కప్పం). ఢిల్లీకి మూటలు పంపడం కోసమే ఇక్కడ రైతులకు పైసలు ఆపేస్తున్నారు" అని ఆరోపించారు. రేవంత్ రెడ్డి 69 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ రాష్ట్రానికి 69 పైసలు కూడా తీసుకురాలేదని ఎద్దేవా చేశారు.

### విత్తనాల కోసం పోలీస్ స్టేషన్లా?

వ్యవసాయం దండగ అన్న పాత కాంగ్రెస్ రోజులు మళ్ళీ వచ్చాయని కేటీఆర్ విమర్శించారు. "నాడు కేసీఆర్ పాలనలో యూరియా, విత్తనాల కోసం రైతులు ఎప్పుడూ ఇబ్బంది పడలేదు. కానీ నేడు విత్తనాల బస్తాల కోసం పోలీస్ స్టేషన్ల ముందు, ఫైర్ స్టేషన్ల ముందు రైతులు క్యూ కట్టాల్సి వస్తోంది. ఇది కాంగ్రెస్ తెచ్చిన మార్పా?" అని నిలదీశారు. కాంగ్రెస్ నాయకులను 'చెడ్డీ గ్యాంగ్'తో పోలుస్తూ.. వారు అంతకంటే ప్రమాదకరమైన 'ముఠా' అని ఘాటుగా విమర్శించారు.


### కాళేశ్వరంపై అసత్య ప్రచారాలకు కాలం చెల్లింది

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన లక్ష కోట్ల అవినీతి ఆరోపణలు కేవలం కుట్రలేనని కోర్టు తీర్పుల ద్వారా వెల్లడైందని కేటీఆర్ స్పష్టం చేశారు. "ప్రాజెక్టులను కాపాడుకోవాల్సింది పోయి, కుట్రపూరితంగా చెక్ డ్యామ్‌లను బాంబులతో పేల్చుతున్నారు. అభివృద్ధిని నాశనం చేస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి. కాంగ్రెస్ నాయకులకు దండం పెట్టడం కాదు.. రాజకీయంగా పిండం పెట్టాలి" అని పిలుపునిచ్చారు.

### అప్పుల కుప్పగా తెలంగాణ

రెండున్నరేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా రూ.3.50 లక్షల కోట్ల అప్పు చేసిందని, ఆ డబ్బు ఎటు పోయిందో సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో ఎకరం రూ.30 లక్షలు పలికిన భూమి ధరలు, నేడు కాంగ్రెస్ పాలనలో పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రజలు వదిలించుకున్న కాంగ్రెస్ పార్టీని, మన తెలంగాణ ప్రజలు నెత్తిన పెట్టుకుని తప్పు చేశామని భావిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

> "రైతులకు జరిగిన మోసాలు గుర్తుచేసేందుకు రైతు సంగ్రామ సదస్సు పెట్టుకున్నాం. నాలుగేళ్ల కిందట ఇదే వరంగల్‌కు కాంగ్రెస్ పెద్దలు వచ్చారు. రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ నయవంచనకు పాల్పడింది. రైతుల ఓట్ల కోసం నాలుగేళ్ల క్రితం కాంగ్రెస్ నేతలు కొంగజపం చేశారు. కాంగ్రెస్ హామీలను నమ్మి రైతులు ఓటు వేశారు . రైతు డిక్లరేషన్‌లో 34 హామీలు ఇస్తే ఒక్కటీ అమలు కాలేదు. రైతు డిక్లరేషన్ అనేది బోగస్‌పత్రం, చిత్తుకాగితం"
>
> - కేటీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు అథారిటీ ఏర్పాటు చేయాలి

- టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత
- కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్
- ఫీజుల నియంత్రణ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన కవిత

**హైదరాబాద్ (ప్రభాత గమనం):**

రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్న ఫీజుల దోపిడీని ప్రభుత్వం తక్షణమే అరికట్టాలని టీఆర్ఎస్ నాయకురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 'నాణ్యమైన విద్య – ఫీజుల నియంత్రణ' రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్య, వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, కానీ ప్రస్తుత ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తోందని ఆమె మండిపడ్డారు.

### ఫీజుల నియంత్రణకు చట్టబద్ధమైన అథారిటీ ఉండాలి

తమిళనాడు రాష్ట్రం తరహాలో తెలంగాణలో కూడా ఫీజుల నియంత్రణ కోసం ఒక 'శాశ్వత అథారిటీ'ని ఏర్పాటు చేయాలని కవిత సూచించారు. "ఫీజుల పెంపుపై ప్రభుత్వం నియంత్రణ లేకపోవడం దారుణం. గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. గుజరాత్ తరహాలో ప్రాథమిక విద్యకు రూ. 15 వేలు, ఉన్నత విద్యకు రూ. 25 వేల కంటే మించి ఫీజు ఉండకూడదనే నిబంధన తీసుకురావాలి" అని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

### ముఖ్యమంత్రి తీరుపై ధ్వజమెత్తుతూ..

విద్యాశాఖ మంత్రి బాధ్యతలను ముఖ్యమంత్రే నిర్వహిస్తున్నా, విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని కవిత దుయ్యబట్టారు. "ముఖ్యమంత్రి హోదాలో ఉండి ప్రైవేట్ స్కూళ్ల ప్రారంభోత్సవాలకు వెళ్లడం ద్వారా సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారు? ఇది కార్పొరేట్ దోపిడీని ప్రోత్సహించడమే అవుతుంది" అని ఆమె విమర్శించారు. రాష్ట్రంలో 75 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లలోనే చదువుతున్నారని, వారి తల్లిదండ్రులపై పడుతున్న భారానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

### గత ప్రభుత్వం వేసిన కమిషన్లను అమలు చేయాలి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజుల నియంత్రణపై తిరుపతిరావు కమిషన్ వేసిందని, ఆ నివేదికను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని కవిత ఆరోపించారు. కేవలం గురుకులాలు ఏర్పాటు చేశామని చెప్పి తప్పించుకోవడం సరికాదని, ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణకు పకడ్బందీ జీవో జారీ చేయాలని ఆమె హెచ్చరించారు.

# మెట్రో రెండో దశకు అనుమతివ్వండి

- కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- ఢిల్లీలో కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ముఖ్యమంత్రి భేటీ
- 122.9 కి.మీల విస్తరణ.. రూ.38,595 కోట్ల అంచనా వ్యయం
- జాయింట్ వెంచర్ గా పట్టాలెక్కించండి..
- డీపీఆర్ ను వెంటనే ఆమోదించాలని కోరిన రేవంత్
- ఫేజ్-1ను అందుకే స్వాధీనం చేసుకున్నాం :కేంద్రమంత్రికి వివరణ



**హైదరాబాద్/న్యూఢిల్లీ (ప్రభాత గమనం):**

విశ్వనగరం హైదరాబాద్‌లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేగవంతం చేసింది. హైదరాబాద్ మెట్రో రెండో దశ (Phase–2) విస్తరణకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. దాదాపు అరగంట పాటు సాగిన ఈ భేటీలో మెట్రో రెండో దశతో పాటు, ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ ఇచ్చే మూడో దశపై కూడా కూలంకషంగా చర్చించారు.

### 122 కిలోమీటర్ల మేర 7 కారిడార్లు

హైదరాబాద్ మెట్రో ఫేజ్–2ను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని కేంద్రమంత్రికి సీఎం వివరించారు. మొత్తం 7 కారిడార్లతో 122.9 కిలోమీటర్ల మేర విస్తరణ కోసం రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను (DPR) ఇప్పటికే సమర్పించినట్లు గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా (50:50 భాగస్వామ్యం) చేపట్టేందుకు త్వరగా ఆమోద ముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు.

### ఫేజ్-1 స్వాధీనం వెనుక మర్మం ఇదే..

హైదరాబాద్ మెట్రో ఫేజ్–1ను నిర్వహించిన ఎల్ అండ్ టీ నుండి రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోకి తీసుకున్న విషయాన్ని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఖట్టర్‌కు వివరించారు. మెట్రో విస్తరణ పనులు ఎక్కడా ఆగిపోకూడదనే ఉద్దేశంతోనే మెట్రో ఫేజ్–1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని తెలిపారు. దీనివల్ల ఫేజ్–2, ఫేజ్–3 పనులు సులభంగా, వేగంగా సాగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

### ఎయిర్‌పోర్టు - ఫ్యూచర్ సిటీ కనెక్టివిటీ

శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుండి 'ఫ్యూచర్ సిటీ'కి కారిడార్‌ను ఫేజ్–3 కింద చేపట్టాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎయిర్ పోర్ట్ ద్వారా ఫ్యూచర్ సిటీకి చేరుకునే ప్రయాణికుల కోసం ఈ మెట్రో లైన్ ఎంతో కీలకంగా మారుతుందని వివరించారు. సమావేశంలో కేంద్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి కె. శ్రీనివాస్‌తో పాటు, రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, మెట్రో ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్. రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నర్సింగ్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

- బస్సు డీజిల్ ఖర్చుల విషయంలో సీనియర్లు, జూనియర్ల మధ్య రచ్చ
- జూనియర్ విద్యార్థిని ఫోన్ లాక్కున్న సీనియర్లు.. బాధితురాలి సోదరుడి ఫిర్యాదుతో వెలుగులోకి
- రంగంలోకి కలెక్టర్, డీఎంఈ.. హాస్టల్ లో ఆంక్షలు విధిస్తూ ప్రిన్సిపాల్ కీలక నిర్ణయం

**వరంగల్ (ప్రభాత గమనం):**

విద్యా కాశీగా పేరుగాంచిన వరంగల్‌లో మరోసారి ర్యాగింగ్ భూతం పడగ విప్పింది. స్థానిక కాకతీయ మెడికల్ కాలేజీ (KMC) ఆవరణలోని బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో సీనియర్ విద్యార్థినులు, జూనియర్లపై ప్రతాపం చూపడం కలకలం రేపింది. కేవలం బస్సు ఖర్చుల విషయంలో మొదలైన చిన్నపాటి వివాదం, ర్యాగింగ్ ఫిర్యాదు వరకు వెళ్లి చివరకు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకునేలా చేసింది.

### అసలేం జరిగింది?:

గత శుక్రవారం ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లే బస్సు డీజిల్ ఖర్చుల వసూలు విషయంలో వివాదం మొదలైంది. ఫస్ట్ సెమిస్టర్ చదువుతున్న ఓ జూనియర్ విద్యార్థిని, ఫైనల్ ఇయర్ సీనియర్లను డీజిల్ ఖర్చుల గురించి ఫోన్ ద్వారా అడిగింది. దీంతో ఆగ్రహానికి గురైన సీనియర్లు.. "జూనియర్ అయి ఉండి మమ్మల్నే డబ్బులు అడుగుతావా?" అంటూ సదరు విద్యార్థినిపై విరుచుకుపడ్డారు. అంతటితో ఆగక, ఆమెను దూషిస్తూ ఫోన్‌ను లాక్కున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. "హాస్టల్‌లో ఫోన్ ఎలా వాడుతున్నావు?" అంటూ ఆమెను వేధించడంతో బాధితురాలు తీవ్ర భయాందోళనకు గురైంది.

### డీఎంఈకి ఫిర్యాదు.. కలెక్టర్ ఆదేశాలు:

బాధిత విద్యార్థిని ఈ విషయాన్ని తన సోదరుడికి వివరించగా, ఆయన వెంటనే స్పందించి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (DME) పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో ఈ వ్యవహారం ప్రభుత్వం దృష్టికి వెళ్ళింది. వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద స్వయంగా ఈ ఉదంతంపై ఆరా తీశారు. కళాశాల ప్రిన్సిపల్ సునీతతో మాట్లాడి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, క్యాంపస్‌లో ర్యాగింగ్‌కు తావు లేకుండా చూడాలని ఆదేశించారు.

### ప్రిన్సిపల్ కౌన్సెలింగ్ - కొత్త నిబంధనలు:

ఫిర్యాదు నేపథ్యంలో ప్రిన్సిపల్ సునీత ఇరు వర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. విద్యార్థుల మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించే ప్రయత్నం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు 'డే స్కాలర్' విద్యార్థులు ఎవరూ హాస్టల్ గదుల్లోకి వెళ్లకూడదని కఠిన ఆదేశాలు జారీ చేశారు.

Printed, Published and Owned by PANDULA RAVICHANDER at .H NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABD, TELANGANA, 506101, Editor. P. Ravichander. email:www.prabhatagamanam.com * RNI NO.TELTEL/2022/83842* CELL : 7780470374